
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in


# తెలుగు సాహిత్యంలో మానవత్వ పరిమళం


డా.వి.కన్నం నాయుడు,లెక్చరర్,మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల,విజయనగరం


"ఈ కాలంలో బ్రతుకు, యీ ప్రపంచాన్ని ప్రతిఫలించు

ఇంటికున్న కిటికీలన్నీ తెరచి, అన్ని పవనాల్నీ ఆహ్వానించు

నువ్వు చెప్పేదేదైనా నీదై వుండాలి, నీలోంచి రావాలి-చించుకొని రావాలి

అన్నా!కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చెయ్యాలి"-దేవరకొండ బాలగంగాధర తిలక్

కులరహిత,మతరహిత సమాజం ఏర్పడాలని,మనుషులంతా ఒక్కటేనని,చెట్టపట్టాలేసుకుని దేశస్తులంతా నడవాలని,అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉండాలని మన కవులు ఆశించారు."విశ్వశ్రేయః కావ్యమ్"అని నన్నయ చెప్పినట్లు సమాజ శ్రేయస్సు కోసం రచనలు చేశారు.అజ్ఞానంతో,మూఢాచారాలతో సమాజంలోని వ్యక్తులు చీలిపోవడం సంఘ శ్రేయస్సుకు మంచిది కాదు.కలవ గలిగితే నిలవగలుగుతాం,చీలిపోతే కూలిపోతాం అనే సత్యాన్ని కవులు గ్రహించి ప్రజల్ని చైతన్య పరిచారు.

తిక్కన మొదలుకొని నేటి ఆధునిక కవుల వరకూ అందరూ సామాజిక బాధ్యతను తమ భుజస్కంధాల కెత్తుకున్నవారే.హరిహరాద్వైతాన్ని ప్రతిపాదించి, మత స్పర్ధలను మాయంచేసి, సామరస్యం నెలకొల్పిన తిక్కన తొలి సామాజిక కవి. శైవ వైష్ణవ మత భేదాలు రూపుమాపి రక్తపాతం లేని సమాజాన్ని తిక్కన ఆశించాడు. మనుషులంతా వాస్తవికతను గుర్తించి, తమలో చీలికలు తెచ్చే ఏలికలను,మత ఛాందస వాదులనూ గుర్తించాలని హితబోధ చేశారు.

తిక్కన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, తన వాదనను మరింత బలంగా వినిపించి విశ్వవ్యాప్తం చేసినవాడు వేమన. కుటిల కులాచారాలను, మూఢాచార పరాయణులను, పగటి వేషగాళ్ళను నిశితంగా విమర్శించినవాడు వేమన. లోకోక్తులను వాడి, హాస్యం మేళవించి, తాను విమర్శించేవాళ్ళు కూడా అందరితో కలసి నవ్వుకునేటట్లు చేయగల సమర్ధుడు వేమన.

"కనకమృగము భువిని కలదు లేదనకయె

తరుణి విడిచిపోయె దాశరథియు

తెలివి లేనివాడు దేవుడెట్లాయెరా

విశ్వదాభిరామ వినురవేమ"

బంగారు లేడి అసలు ఉంటుందా? ఒకవేళ ఉంటే అది పరుగెడుతుందా?అని ఆలోచించకుండా భార్యను ఒంటరిగా వదలి వెళ్లిన రాముడు తెలివిలేనివాడు కదా!దేవుడెలా అవుతాడు?అని వేమన మౌళికమైన ప్రశ్న. అదేవిధంగా

"విప్రులెల్ల జేరి వెఱ్ఱి కూతలు గూసి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

సతిపతులను గూర్చె సమ్మతమున

మును ముహూర్తముంచ ముండెట్లు మోసెరా

విశ్వదాభిరామ వినురవేమ"

గ్రహబలం, తారాబలం చక్కగా చూసి మంచి శుభలగ్నంలో వివాహాలు జరిపించినప్పటికీ అవి విచ్ఛిన్నం కావడాన్ని వేమన ప్రశ్నిస్తున్నాడు. ఒకే ముహూర్తంలో జరిగిన పెళ్లిళ్ల ఫలితాలు ఎంత భిన్నంగా ఉంటాయో ఊహించమంటున్నాడు.

"మాలవాని నేల మహి మీద నిందింప

నొడల రక్తమాంస మొకటి కాదొ?

వానిలోన మెలగు వాని కులంబేది?"-అని వేమన ఆలోచించమంటున్నాడు.

గురజాడ కూడా తన రచనల్లో మానవతా విలువల్ని పరిమళింప జేశాడు.

"మంచి చెడ్డలు మనుజులందున

ఎంచి చూడగ రెండె కులములు

మంచి యన్నది మాల యైతే

మాల నే నౌదున్ "-

గురజాడ శారీరకంగా బలహీనుడైనా మానసికంగా దృఢసంకల్పం కలిగినవాడు. మూఢ నమ్మకాలను నిర్ద్వంద్వంగా ఖండించిన ధీశాలి.

"మనిషి చేసిన రాయి రప్పకి

మహిమ కలదని సాగిమొక్కుతు

మనుషులంటే రాయి రప్పల

కన్న హీనంగ చూస్తావే

దేవుడెకడో దాగెనంటూ

కొండ కోనల వెతుకులాడ

కన్ను తెరిచిన కానబడడో

మనిషి మాత్రుడి యందు లేడో

యెరిగి కోరిన కరిగి యీడో"ముక్తి"-అని గురజాడ మనిషిలోనే దేవుని దర్శించమన్నాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

గురజాడ హేతువాది. దేన్నీ గుడ్డిగా విశ్వసించడు. తాను నమ్మిన దాన్ని కుండబద్దలు గొట్టినట్లు చెబుతాడు. ఒకప్పుడు తోకచుక్కను అరిష్టంగా, భావించే జనాల భయాన్ని పోగొట్టడానికి ప్రయత్నించాడు.

"ధూమకేతువు కేతువనియో

మోము చందురు డలిగి చూడడు

కేతువా యది? వేల్పు లలనల

కేలి వెలితొగ కాంచుమా!"-

తోకచుక్కను దేవతా స్త్రీల చేతిలోని తెల్లని కలువ పువ్వులా భావించమన్నాడు. అంతే కాకుండా

"తెగులు కిరవని కతలు పన్నుచు

దిగులు చెందుటదేటి కార్యము

తలతు నేనిది సంఘు సంస్కర

ణ ప్రయాణ పతాకగాన్" అని ప్రకటించాడు.

కవుల కల్పనా ప్రభావంతో ప్రచారం పొంది, వ్యాప్తిలో ఉన్న కల్పవృక్షం, కామ ధేనువు, ఆది శేషువు లాంటి భావనలు గల పురాణాల నుద్దేశించి –

"కవుల కల్పన కలిమినెన్నో

వన్నె చిన్నెలు గాంచు వస్తువు

లందు,పెట్టి పురాణ గాథలు;

నమ్మ జెల్లునె పండితుల్ " అని లోకహితమే తన ధ్యేయంగా సనాతనధర్మం పేరుతో సమాజాన్ని తప్పుదోవ పట్టించే వాళ్ళ మాయ నుండి బయటపడమని బోధిస్తున్నాడు.అంతే కాకుండా తాను కోరుకునే సమాజ రూపు రేఖల్ని ఇలా వ్యక్తపరుస్తాడు-

"యెల్ల లోకము వొక్క యిల్లై

వర్ణ భేదము లెల్ల కల్లై

వేల నెరుగని ప్రేమ బంధము

వేడుకలు కురియ

మతము లన్నియు మాసిపోవును

జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

అంత స్వర్గ సుఖంబులన్నవి

యవని విలసిల్లున్" అని గురజాడ ప్రపంచ శాంతి దూతగా, ద్రష్టగా అనిపిస్తాడు.

గురజాడ తర్వాత గుఱ్ఱం జాషువ కూడ అవే భావాలను తన రచనల్లో ప్రతిఫలించారు. దేవుడి పేరుతో జరుగుతున్న అమానవీయ ఆచారాలను ప్రజల కళ్ళ ముందుంచి, వారి గంతలనుతొలగించే ప్రయత్నం చేశారు.

"ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించు గాని దుః

ఖితమతులైన పేదల పకీరుల శూన్యములైన పాత్రలన్

మెతుకు విదల్పదీ భరతమేదిని ముప్పదిమూడు కోట్ల దే

వత లెగబడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులాఱునే" అని పేదవాని ఆకలి తీర్చకుండా బొమ్మల(సీతారాముల కళ్యాణం) పెళ్లిళ్లకు లక్షల రూపాయలు ఖర్చుచేసే ధనవంతుల మూర్ఖత్వాన్ని ప్రశ్నిస్తున్నాడు జాషువ.

జాషువ వ్యక్తీకరించిన భావం లాంటి భావనసే త్రిపురనేని రామస్వామి చౌదరి గారు కూడా వ్యక్తీకరించారు. వీరు ప్రముఖ హేతువాది. సూతపురాణం, కురుక్షేత్ర సంగ్రామం,శంబుక వధ, ఖూనీ మొదలైన రచనల ద్వారా పురాణాల బండారం బయటపెట్టి సంప్రదాయాల మేలిముసుగును తొలగించారు.

"మల మల మాడు పొట్ట తెగ మాసిన బట్ట కలంత బెట్టగా

విలవిల యేడ్చుచున్న నిరుపేదకు జాలిని జూపకుండ ను

త్తలపడి పోయి జీవరహితంబగు బొమ్మకు నిండ్లు వాకిళుల్

పొలమును బొట్ర గూర్చెడి ప్రబుద్ధ వదాన్యుల నిచ్చ మెచ్చెదన్" అని దీనుల దుస్థితిని, భక్త పరాయణుల అజ్ఞానాన్ని వెల్లడిస్తున్నారు.

నార్ల వెంకటేశ్వర రావు సీత జోస్యం, జాబాలి, నరకంలో హరిశ్చంద్రుడు మొదలైన రచనల ద్వారా ప్రజల్ని మేల్కొల్పడానికి తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి. ఆరోగ్యం సహకరించకపోయినా, రెండు, మూడుసార్లు హార్ట్ స్ట్రోక్ వచ్చినా లెక్కచేయకుండా ప్రజల ఛాందస భావాలనూ,గుడ్డి నమ్మకాలనూ తొలగించాలని అహర్నిశలూ పరితపించిన ధన్యజీవి. వారి రచనలను చదివి,వారి కృషిని అర్థం చేసుకుని నేటి యువత ముందుకు సాగాలి. అప్పుడే సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి జరుగుతుంది.

సనాతన ధర్మం పేరుతో పుక్కిటి పురాణాలను ప్రచారం చేసిన మనువాదులు, బ్రాహ్మణ వాదులపై దళిత కవులు పదునైన పదజాలంతో తమ వ్యతిరేకతను చాటుకున్నారు. రాంరెడ్డి గారు "కాస్త సిగ్గుపడదాం"అనే ఖండికలో –

"భక్తుడి శిరచ్ఛేదనం చేసేవాడు,వాడు రాముడైనా దేవుడెట్లా అవుతాడ్రా?

శిష్యుడి బొటనవేలునే కోసేసినోడు, వాడు బాపనోడైనా గురువెట్లా అవుతాడు?

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

సాటి మనుషుల్నిట్టా కీటకాలకన్నా తక్కువచేసిన మనం

అసలు మనం మనుషుల మెట్లా అవుతాం?" అని ప్రశ్నిస్తాడు.

. శివసాగర్ గా ప్రసిద్ధుడైన కె.జి.సత్యమూర్తి "చిక్కనవుతున్న పాట"అనే ఖండికలో-

. "శంబుకుడు పెదాల మీద చిరునవ్వుతో

రాముణ్ణి వధిస్తున్నాడు

ఏకలవ్యుడు ద్రోణుని బొటనవేలును

గొడ్డలితో నరుకుతున్నాడు

బలి తన చిరు పాదాలతో వామనుణ్ణి

పాతాళానికి తొక్కేస్తున్నాడు

మనువు కళ్ళల్లో 'సూదులు గుచ్చుకొని

నాలిక తెగ్గోసుకుని

చెవిలో సీసం పోసుకుని

శ్మశానంలో దొర్లుతున్నాడు"

. దళిత కవులు బ్రాహ్మణీయ సంస్కృతిని, హిందూ పురాణాలను, మతాలనూ, కర్మ పునర్జన్మ సిద్ధాంతాలనూ ప్రశ్నించారు. ఒక సందర్భంలో గుఱ్ఱం జాషువ కూడా –

"ముసలివాడైన బ్రహ్మకు పుట్టినారు

నలుగురు కుమారులనుట విన్నాము గాని

పసరము కన్న హీనుడభాగ్యుడైన

అయిదవ కులస్థు డెవరమ్మా సవిత్రీ" అని ప్రశ్నించాడు.

. ప్రాచీన కవులనుండి ఆధునిక అభ్యుదయ కవుల వరకూ మానవతావాదులు, ఆశావాదులూ, హేతువాదులూ ఎంతగా తపించినప్పటికీ ఇప్పటికీ సమాజంలో "తెనుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది, డ్రైనేజీ స్కీము లేక డేంజరు గా మారుతోంది"అన్న విధంగానే ఉంది.కరడు గట్టిన అహేతుక సిద్ధాంతాల ముసుగులో కొన్ని శక్తులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దేవరకొండ బాల గంగాధర తిలక్ ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నారు-

"దేవుడా ! రక్షించు నా దేశాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

పవిత్రుల నుండి పతివ్రతలనుండి,పెద్ద మనుషుల నుండి

పెద్ద పులుల నుండి,నీతుల రెండు నాల్కలు సాచి బుసలుకొట్టే,

నిర్హేతుక కృపా సర్పాల నుండి

లక్షలాది దేవుళ్ళ నుండి,వారి పూజారుల నుండి

వారి వారి ప్రతినిధుల నుండి,సిద్ధాంత కేసరుల నుండి

సిద్ధుల నుండి,శ్రీమన్మద్గురు పరంపర నుండి ...."

ఈ విధంగా తెలుగు కవులు సమాజంలో అలముకున్న అజ్ఞానాన్ని తొలగించి, ప్రజల్ని మేల్కొల్పడానికి, సరియైన మార్గంలో పయనింపజేయడానికి తమ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. కానీ సూడో సైన్స్, బ్రాహ్మణ భావజాలం,మతం మౌఢ్యులు, మనువాదులు సమాజం పై తమ గట్టి పట్టును సడలనివ్వడం లేదు.మరింత పట్టు బిగించడానికి నిత్యం ప్రయత్నిస్తూనే ఉన్నారు.నేటి యువకవులు కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తించి, తమకు ముందున్న మహా కవుల కృషిని కొనసాగిస్తే మానవ సమాజం ప్రగతి వైపు అడుగులు వేస్తుందని నిర్ద్వంద్వంగా,నిస్సందేశంగా చెప్పవచ్చును.

ఉపయుక్త గ్రంథాలు :-

1. అమృతం కురిసిన రాత్రి (కవితా సంపుటి)-బాల గంగాధర తిలక్,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,హైదరాబాద్,ప్రచురణ నెం. 1545,డిసెంబర్,1990.

2. కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి జీవితం-సాహిత్యం-త్రిపురనేని సుబ్బారావు,కవిరాజ సాహితీ సదనం, హైదరాబాద్,సూర్యా ఆర్ట్ ప్రింటర్స్ , హైదరాబాద్.

3. కన్యాశుల్కం-నూరేళ్ళ సమాలోచనం-సంపాదకులు-ఆచార్య మొదలి నాగభూషణ శర్మ,డా.ఏటుకూరి ప్రసాద్, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,హైదరాబాద్,ప్రచురణ నెం.2175 సెప్టెంబర్,1999.

4. గురజాడ రచనలు-కవితల సంపుటి -సంపాదకుడు -సెట్టి ఈశ్వరరావు,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, ప్రచురణ నెం.2350/1916R ,ఏప్రిల్,2005.

5. గబ్బిలము-గుఱ్ఱం జాషువ -ఇన్సాన్ ప్రింటర్స్, బెంజి సర్కిల్ ,విజయవాడ, మర్చి,1987.

6. జాషువా సాహిత్యం-దృక్పథం-పరిణామం-ఆచార్య ఎండ్లూరి సుధాకర్,మానస,మనోజ్ఞ ప్రచురణలు, రాజమండ్రి,

7. దళిత వాద వివాదాలు-సం. ఆచార్య ఎస్వీ సత్యనారాయణ

8. దళిత సాహిత్య తత్త్వం -డా.కె.సంజీవరావు (శిఖామణి) ఏప్రిల్,2007.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(1), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.20.2.3.2.6
www.ijmer.in

9. మహోదయం-కె.వి.రమణారెడ్డి- విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,ఏలూరు రోడ్డు,విజయవాడ-2,ప్రచురణ నెం.691, మే,1969.

10. మనుధర్మశాస్త్రము-భరణి పబ్లికేషన్స్,విజయవాడ,నవంబర్,2007.

11. వేమన-రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ,ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు,డిసెంబర్,1971.

12. వేమన-శ్రీ మరువూరు కోదండ రామిరెడ్డి (వ్యాసం)-యువభారతి -చైతన్యలహరి-ఉపన్యాస మంజరి,30.07.72